**:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (18.02.2021)**

**01.** పల్లవి :

అనరాదు వినరాదు అతని మాయలు నేఁడు ।
దినదిన క్రొత్తలాయ ద్రిష్టమిదే మాకు ॥ ॥ అనరాదు ॥

**02.** చరణం :

ఆడెడి బాలుర హరి అంగిలి చూపుమని ।
తోడనే వాండ్ల నోర దుమ్ములు చల్లి ।
ఈడ మాతోఁజెప్పగాను ఇందరముఁ గూడిపోయి ।
చూడఁబోతే పంచదారై చోద్యమాయనమ్మా ॥ ॥ అనరాదు ॥

**03.** చరణం :

తీఁట తీగెలు సొమ్మంటా దేహము నిండాఁగట్టె ।
తీఁటకుఁగాక బాలులు తెగి వాపోఁగా ।
పాటించి ఈ సుద్ది విని పారితెంచి చూచితేను ।
కోటి కోటి సొమ్ములాయ కొత్తలో యమ్మా ॥ ॥ అనరాదు ॥

**04.** చరణం :

కాకిజున్ను జున్ను లంటా గంపెఁడేసి తినిపించి ।
వాకొలిపి బాలులెల్ల వాపోవఁగా ।
ఆకడ శ్రీ వేంకటేశుఁడా బాలుల కంటి నీరు ।
జోకగ ముత్యాలు సేసెఁజూడఁగానే నేము ॥ ॥ అనరాదు ॥

- - -